## అభివృద్దే లక్ష్యంగా పనిచేశాం : ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
గత పాలకులు చేయని ఎన్నో అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో సర్పంచ్ దారం లక్ష్మీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అశీర్వాద సభలో అయన పాల్గొని మాట్లాడారు. మిషన్ కాకతీయ పథకంతో గ్రామంలోని ఎక్క చెరువును అభివృద్ధి చేసుకున్నామన్నారు. గ్రామంలో కుల సంఘ భవనాలు, రోడ్లు, సీసీ రోడ్ల వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించామని తెలిపారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించడంలో మంత్రి హరీశ్‌రావు మేలు మరవలేనిదన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు నిర్మల, కవిత, చంద్రకళ, దారం లక్ష్మీ, సబిత, పాకాల మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, తిరుపతిరెడ్డి, మోహన్, దేవయ్య, శ్రీనివాస్‌రావు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## 12 గోమారంలో ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్

**-ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్**

**శివ్వంపేట, అక్టోబర్10 ప్రభాతవార్త:** ఈ నెల 12న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలం గోమారంలో వాలీబాల్ టౌర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాల రమేష్ సోమవారం తెలిపారు. క్రీడా మైదానాన్ని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల జట్లు ఇందులో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. అండర్–14, అండర్–17 విభాగంలో బాలురు, బాలికలకు వాలీబాల్ క్రీడలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19న మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టౌర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందని ఆయన అన్నారు. 12న ఉదయం 9 గంటలకు వాలీబాల్ క్రీడాకారులు రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ కిషోర్ కుమార్, పీఈటీ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

## రైతుల రుణ మాఫీ, కొత్త రుణాల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రైతుల రుణ మాఫీ, కొత్త రుణాల పంపిణీ ప్ర క్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సంబంధితశాఖ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాలోని బ్యాంకు, వ్యవసాయ అధికారులతో రైతుల రుణమాఫీ, కొత్త రుణాల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎపిజీవిబిలో 7876 మంది రైతులకు గానూ 33.26 కోట్లు, ఎస్‌బీఐలో 2740 మంది రైతులకు గానూ 21.92 కోట్లు యూబిఐలో 2762 రైతులకుగానూ 15.45 కోట్లు, ఇతరత్రా బ్యాంకులలో సుమారు 10272 ఖాతాలకు గానూ 25 కోట్ల పెండింగ్ రైతు రుణమాఫీ నగదును వేగంగా రైతులకు అందజేయాలన్నారు. వివిధ బ్యాంకుల్లో పెండింగ్ ఉన్న రుణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు, ఎడిఎ, ఎవోలు బ్యాంకర్ల దగ్గర నుంచి వివిధ గ్రామాల్లో పెండింగ్ జాబితా మాదిరి బ్యాంకు మేనేజర్లతో మాట్లాడి లోన్ రిన్వల్ చేసి రైతులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకు మేనేజర్లు, అర్‌ఎంలు పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని వేగంగా తనకు అందించాలన్నారు. సమావేశాలకు బ్యా ంకర్ల అర్‌ఎంలు హాజరు కావాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మాడల్ కోడ్ అఫ్ కండక్టు ఉన్నందున బ్యాంకు, వ్యవసాయ అధికారులు ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్, డిఆర్‌డిఎ పీడీ జయదేవ్ అర్యా, పీడీ మెప్మా హనుమంతరెడ్డి, యుబిఐ అర్‌ఎచ్ వికాస్, ఎపిజీవీబీ అర్‌ఎం ఉదయ్‌కిరణ్, టిజిబి అర్‌ఎం లక్ష్మణ్, బ్యాంకు రీజనల్, మెప్మా, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల కోడ్ అమలుతో లైసెన్స్ తుపాకులను**

## స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించాలి : సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ ఉన్న తుపాకులను వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఈనెల 16లోడి డిపాజిట్ చేయాలని..ఎన్నికల కోడ్ పూర్తికాగానే తిరిగి నిబంధనల ప్రకారం తీసుకోవాలని సీపీ శ్వేత తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 16లోగా తుపాకులు డిపాజిట్ చేయనివారిపై ఎలక్షన్ కమిషన్ అదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పాక్షపాతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ అదేశాలను ప్రజలు, ప్రజాప్రతినిధులు తుచా తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలోని బార్డర్ పోలీసు స్టేషన్లలో 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని 24 గంటలు వాహనాలు తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

**జిల్లాలో చెక్‌పోస్టులు**
జిల్లాలోని చిన్నకోడూరు మండల పోలీసుస్టేషన్ పరిధిలోని జక్కాపూర్, బెజ్జంకి పోలీసు పరిధిలోని దేవక్కపల్లి, ములుగు పోలీసు స్టేషన్ వంటిమామిడి, భూంపల్లి పోలీసు స్టేషన్ భూంపల్లి ఎక్స్ రోడ్డులో పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ శ్వేత వివరించారు. బేగంపేట పోలీసు స్టేషన్ ఎదురుగా, జగదేవపూర్ పోలీసు స్టేషన్ ఎదురుగా, మద్దూరు పోలీసు స్టేషన్ లద్దునూర్, చేర్యాల పోలీసు స్టేషన్ ముస్త్యాల, అక్కన్నపేట పోలీసు స్టేషన్ జిల్లెలగడ్డ చౌరస్తాలో పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య

**గజ్వేల్, అక్టోబర్ 10(ప్రభాతవార్త):** పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల మానవ వనరుల కేంద్రంలో అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య మాట్లాడుతూ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2023 అనేది జ్ఞానాన్ని మెరుగుపర్చడానికి, అవగాహన పెంచడానికి మరియు సార్వత్రిక హక్కుగా ప్రతి ఒక్కరి మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే, రక్షించే చర్యలను నడపడానికి మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవహక్కు అనే థీమ్ ముందుకు సాగాలన్నారు. మానసిక ఆరోగ్యం ప్రజలందరికీ ప్రాథమిక మానవహక్కు, ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం అత్యున్నతస్థాయిని పొందే హక్కు ఉందన్నారు. ఇందులో మానసిక ఆరోగ్య ప్రమాదాల నుండి రక్షించబడే హక్కు, అందుబాటులో ఉండే ఆమోదయోగ్యమైన మరియు మంచి నాణ్యమైన సంరక్షణ హక్కు మరియు సమాజంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మరియు చేర్చుకునే హక్కు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింలు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, యామిని, ప్రత్యేక అవసరాలు గల కేంద్రం నిర్వాహకులు హరిత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

**సురభిలో...**

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
నేడు పెరుగుతున్న నాగరికతలో మానసిక అరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం అని సురభి కళాశాల మానసిక వైద్య విభాగం డాక్టర్ హరీష్‌పిన్నోజి అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి సమీపంలో ఉన్న సురభి సైన్స్ అండ్ మెడికల్ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం మాట్లాడుతూ నేటి అహారపు అలవాట్లు ధూమపానం, మద్య పానం, అలోచన విధానం పనిలో ఉండే ఒత్తిడి వలన కలిగే మానసిక స్థితిగతులపై వివరించారు. యోగా చేయడం వలన డాక్టర్ల సలహాలు సూచనలను పాటించడం వలన మానసిక అరోగ్యంతో పాటు శారీరక అరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని సూచించారు. సురభి కళాశాలలో మానసిక అరోగ్యానికి సంబంధించి అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అసుపత్రి ఎండి. శివరామచారి, డాక్టర్ రాజేష్, డాక్టర్ రఫీ, పిఅర్‌ఓ పర్శరాములు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌కు గౌరవెల్లిని వరంగా ఇచ్చిన కెసిఆర్

**ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు**



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**హుస్నాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త**
సిఎం కెసిఆర్ హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవెల్లి ప్రాజెక్టును వరంగా ఇస్తే అడ్డుపుల్లలా కాంగ్రెస్ బిజెపిలు మారి న్యాయస్థానాల చుట్టూ తిప్పుతున్నా అలుపెరగని పోరాటంతో ముఖ్యమంత్రి ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలతో ఆడబిడ్డల కాళ్లు కడిగేందుకు సిద్దమయ్యారని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఈ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీలు అందించామన్నారు. అయినా నిర్వాసితులకు ఆశలు చూపి పూర్తయిన ప్రాజెక్టును ప్రారంభించకుండా కాంగ్రెస్, బిజెపిలు నిర్వాసితులతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారన్నారు. ఏదిఏమైనా కొద్ది రోజుల్లోనే ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం ఈనెల 15న సిఎం కేసీఆర్ ఏర్పాటు చేయనున్న ప్రజాశీర్వాద సభ ద్వారా శంకారావం పూరించనున్న నేపథ్యంలో సభాస్థలాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌తో కలసి పరిశీలించి పలు సూచనలుచేశారు.

**ముచ్చటగా మూడోసారి సిఎం కెసిఆరే...**
రైతులకు సాగునీరు అందించాలని సిఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1టిఎంసి నుండి 8 టిఎంసిలకు పెంచితే ప్రాజెక్టు పనులను అడ్డుకోవాలని చూసింది కాంగ్రెస్, బిజెపి తోడుదొంగలు కాదా అని మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్ కుమార్‌తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తల మీద నమ్మకంతో సిఎం కేసీఆర్ మూడోసారి హుస్నాబాద్‌లోనే ఎన్నికల సభ పెడుతున్నారని అన్నారు. ఈ ప్రాంతం హైదరాబాద్‌కు ఈశాన్యంలో ఉండడంతో కలసి వచ్చిన నియోజకవర్గంగా ఎప్పుడు చెబుతుంటారని ఆయనకు ఈ నియోజకవర్గం లక్ష్మి నియోజకవర్గమన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా ముచ్చటగా మూడోసారి సిఎం కేసీఆరే గెలవబోవడంతో పాటు ఎమ్మెల్యేగా వొడితల సతీష్‌కుమార్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అసత్య సర్వేలతో అధికారంలోకి రాబోతున్నామని గోబల్స్ ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటి వరకు కనీసం టిక్కెట్లు ఇచ్చుకోలేని దయనీయ స్థితిలో నాకంటే నాకంటూ కొట్టుకుంటూ ఢిల్లీకి ఇంటికి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. 2009లో వారు ఇచ్చిన మేనిఫెస్టోలో ఏ ఒక్క హామీని నెరవేర్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని చెప్పి టిఆర్ఎస్ పార్టీతో పొత్తుపెట్టుకుని అధికారంలోకి వచ్చాక ప్రత్యేక తెలంగాణ ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు టిఆర్ఎస్ పార్టీని మింగాయాలని చూసిందన్నారు. రాష్ట్రంలో రైతులకు 3గంటల కరెంట్ చాలు అని కాంగ్రెస్ పార్టీ అంటుంటే బిజెపి రైతుల బావిల దగ్గర మీటర్లు పెట్టాలని చూస్తున్నా వారి పప్పులు ఉడకకుండా రైతులకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 24గంటల ఉచిత కరెంట్ ఇస్తుంది సిఎం కేసీఆర్ అని గుర్తుచేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను కాపీకొట్టి మోడీ ప్రభుత్వం దేశం మొత్తం అమలు చేస్తోందన్నారు. ఒకప్పుడు తిండి గింజలు లేని తెలంగాణ నేడు దక్షణ భారతదేశానికి ధాన్య బాండాగారంగా మారిందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మి ఓటువేసి అధికారం కట్టబెడితే కిందపడిపోవడం ఖాయమన్నారు. ఈ నెల 15న బిఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను సిఎం కేసీఆర్ హైదరాబాద్‌లో ప్రకటించి నేరుగా హుస్నాబాద్ వస్తారన్నారు. ఈ సందర్బంగా బిఆర్‌ఎస్ ఇచ్చే మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ కావడం ఖాయమన్నారు. 15న హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసే సభకు ఈ ప్రాంత ప్రజలు,నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, హన్మకొండ జడ్పి వైస్ చైర్మెన్ సుదీర్‌కుమార్, సిద్ధిపేట జడ్పి వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపిలు లకావత్ మానససుభాష్, మాలోతు లక్ష్మీభీలునాయక్, ఎఎంసి చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, నేషనల్ కోఆపరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, కోహెడ ప్యాక్స్ చైర్మెన్ పేర్యాల దేవేందర్‌రావు,పార్టీ మండల అధ్యక్షులు వంగ వెంకటరామిరెడ్డి, పెసరు సాంబరాజు, ఆవుల మహేందర్, ఎండి అన్వర్, నాయకులు చిట్టి గోపాల్‌రెడ్డి,ఎండి అయూబ్, యువ నాయకులు సూరంపల్లి పర్శరాములు, గందె చిరంజీవి, భుక్య రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## 17న సిఎం కెసిఆర్ ప్రజా అశీర్వాద సభ

**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట నాటి ఉద్యమానికి..నేటీ అభివృద్ధికి దిక్సూచిగా మారిందని.. సిద్దిపేట జిల్లా, సాగు నీటీ కల గోదావరి జలాలు, రైలు కల నెరవేర్చుకున్నామని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటలో ఈనెల 17న జరిగే సిఎం కెసిఆర్ సభకు జనసమీకరణ, సభా సమాయత్తంపై పార్టీ శ్రేణులకు మంగళవారం దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న సిఎం కెసిఆర్ సిద్దిపేటలో ఎన్నికల శంఖారవాన్ని పూరించనున్నారని తెలిపారు. లక్ష మందితో ప్రగతి, ప్రజా అశీర్వాద సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. 50 రోజులు నా కోసం కష్టపడితే 5 ఏళ్లు మీ సేవలో ఉంటానని తెలిపారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని తలదన్నేల ముందుకు సాగుదామన్నారు. ఈ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో లక్ష 50 వేల మెజార్టీ సాధించేలా సైనికుల్లా పని చేద్దామన్నారు. సిద్దిపేట ప్రజలు అందిస్తున్న ప్రేమ అదరణకు నా తుది శ్వాస వరకు సేవ చేస్తానని తెలిపారు. రాధాకృష్ణశర్మ, రాజనర్సు, మారెడ్డి రవీందర్‌రెడ్డి, చిన్న, సాయిరాం, సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఎర్ర యాదయ్య, కనకరాజు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు 'గూడు'కల్పించరా ....!?

**అక్కన్నపేట, అక్టోబరు10, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రాంతంలో అడవిబిడ్డలైన గిరిజనులకు గూడు కల్పించకపోవడం అన్యాయమని అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టి అబ్ధిదారులకు ఎంపిక చేసిన ప్రక్రియలో అసలు మహిళా గిరిజనులకు చోటు కల్పించకపోవడం మరీ దారుణమని అక్షేపణ తెలియచేసారు. ఈ విషయంలో హుస్నాబాద్ శాసనసభ్యులు, అధికార యంత్రాంగం స్పందించి గిరిజన మహిళలకు గృహలక్ష్మి పథకంలో చోటు కల్పించాలని ముత్యాల సంజీవరెడ్డి వారికి విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

## ప్రజాభిప్రాయం మేరకే పరిశ్రమ విస్తరణ

**జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు**

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ప్రజాభిప్రాయం ఉంటేనే పరిశ్రమను విస్తరించాలని జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కామారంలోని అన్స్ ఇస్పాత్ ఎల్ఎల్‌సి పరిశ్రమ విస్తరణలో భాగంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటువల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాన్ని బట్టి, శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.వాయు కాలుష్యాన్ని నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల ఏర్పాటుతో చుట్టూ ఉన్న గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని, యజమాన్యం స్థానికులను ఉద్యోగాలలో తీసుకోవాలని ఆయన సూచించారు. పరిశ్రమ యజమానులు పర్యావరణ పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.సర్పంచి యాదగిరి, చైర్మన్ అంజిరెడ్డిలు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న టైర్ల పరిశ్రమ,అలాగే చిప్స్ పరిశ్రమ నుండి వచ్చే కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలో వేప,గానుగ,రాగి చెట్లను పెంచాలని, వాయు కాలుష్య నియంత్రణలను ఏర్పాటు చేశారని, గాలి,నీరు నమూనాలను సేకరిస్తామని కాలుష్య నియంత్రణ మండల ఈఈ తెలిపారు. స్థానికంగా ఉన్న టైర్ల పరిశ్రమ నుండి అధికంగా వాయు కాలుష్యం అవుతుందని, పరిశ్రమను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఈఈకి అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం పరిశ్రమ యజమాని సతీష్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం పరిశ్రమ 27వేల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుందని, లక్ష టన్నుల ఉత్పత్తే లక్ష్యంగా పరిశ్రమను విస్తరించనున్నట్లు ఆయన తెలిపారు. సీఎస్ఆర్ ద్వారా రూ.40లక్షల రుపాయల నిధులను స్థానికంగా ఉన్న గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. స్థానికులకు 70 ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. ప్రజల అభిప్రాయంమేరకు పరిశ్రమను విస్తరిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో రామాయంపేట ఇంచార్జి ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, సర్పంచి యాదగిరి, సొసైటి చైర్మన్ అంజిరెడ్డి,ఎన్జీవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## ఎన్నికల నిబంధనలపై అధికారులకు అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
నిఘా బృందాలు సమర్థవంతంగా పని చేసి ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాకనియోజకవర్గాలకు కేటాయించిన ఎన్నికల ఎంసీసీ, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి, వీఎస్‌టి బృ ందాల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధులను అధికారులంతా స్పూర్తితో నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. నిఘా బృందాలు అన్ని మండలాలను కవర్ చేయాలన్నారు. ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వహించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి అధికారి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. తనిఖీల్లో డబ్బులు దొరికితే సీజ్ చేసేటప్పుడు అ డబ్బు ఎందుకు తీసుకెళ్తున్నారో పరిశీలించి సరైన అధారాలు చూపకపోతే సీజ్ చేయాలన్నారు. సంబంధిత వ్యక్తులకు రశీదు ఇవ్వలన్నారు. సీజ్ చేసిన డబ్బులను ట్రెజరిలో డిపాజిట్ చేయాలని లేదా హెడ్ క్వార్టర్ పోలీసు స్టేషన్‌లో అందజేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో టీంలు మరింత అప్రమత్తంగా పని చేయాలన్నారు. లిక్కర్, ఇతర ఉచిత పంపిణీలు జరగకుండా చూడాలన్నారు. వీడియో సర్వేలెన్స్ టీం అన్ని రాజకీయ పార్టీల సమావేశాలను వీడియో తీయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ కంట్రోల్ రూమ్ లేదా సి.విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి 15 నిమిషాలలో స్పాట్‌కు వెళ్లి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు టీంలు అర్వోకు రిపోర్టు చేయాలన్నారు. సీపీ శ్వేత తదితరులు మాట్లాడారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎన్నికల అధికారులు బెన్‌శాలెం, బన్సీలాల్ పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు ఒకరోజు సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో వర్క్‌షాప్

**-పాల్గొన్న రిటైర్డ్ ఐజీపీ ఆనంద్‌వర్ధన్ శుక్ల**



మాట్లాడుతున్న రిటైర్డ్ ఐజీపీ ఆనంద్‌వర్ధన్ శుక్ల

**మెదక్ అర్బన్, అక్టోబర్10 ప్రభాతవార్త:** సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ గురించి పోలీస్ అధికారులకు ఒక రోజు వర్క్‌షాప్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం మంగళవారం జిల్లా నూతన పోలీస్ కార్యాలయంలో అధికారులకు సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో వర్క్‌షాప్ రిటైర్డ్ ఐజీపీ ఆనంద్‌వర్ధన్ శుక్ల నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐజీపీ ఆనంద్‌వర్ధన్ శుక్ల మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారికి ప్రజల సమస్యలు సామరస్యంగా ఓర్పు సహనంతో వినడం, బాధ్యతగా వివరించడం, సమస్యను తీర్చడం చాలా ముఖ్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలందరూ మా పోలీసులు మాకు రక్షణ కల్పిస్తారు, బాధ్యతగా వ్యవహరిస్తారు అనేక నమ్మకం చాలా ముఖ్యమన్నారు. పోలీసుల అంచనాలు ప్రజల అంచనాలకు తగ్గట్లుగా పోలీసులు స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా సేవలందించాలన్నారు. ధనిక, పేద అనే తేడా లేకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని సమానంగా చూడాలన్నారు. ప్రజా సేవకులమని గుర్తెరిగి విధులు నిర్వహించాలన్నారు. వాహనాల తనిఖీలలో, నాకా బందీలలో పోలీసులు ప్రవర్తించవలసిన విధివిధానాల గురించి వివరించారు. సాఫ్ట్ స్కిల్ శిక్షణ అనేది సామాజికంగా వృత్తిపరంగా ముఖ్యమైన వ్యక్తిగత లక్షణాలు కమ్యూనికేషన్ సామర్థ్యాలు మొదలైన వాటిపై భాగా ప్రభావితం చేస్తాయని తెలిపారు. ఒక వ్యక్తి ఒక వ్యవస్థ విజయం ఎదుగుదలలో సాఫ్ట్ స్కిల్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో టీం వర్క్ చాలా ముఖ్యమని, ఏదైనా సమస్య ఉంటే అందరూ కలిసి చర్చించుకోవాల న్నారు. స్పిరిట్యువల్ రిలాక్సేషన్, ఫిజికల్ రిలాక్సేషన్, ఎమోషనల్ రిలాక్సేషన్, మెంటల్ రిలాక్సేషన్, ఒక పద్ధతి ప్రకారం ప్లానింగ్ చేయడం, కోపం ఉద్రేకాలను అదుపులో ఉంచుకోవడం, టైమ్ మేనేజిమెంట్ వంటి చర్యలు కూడా ఒత్తిడిని మేనేజ్ చేయవచ్చన్నారు. ఒత్తిడిని జయించాలంటే పెద్ద పెద్ద ప్రణాళికలు అవసరం లేదని, ప్లానింగ్ మార్చుకుంటే చాలు, దానిని బట్టి మైండ్ సెట్ మార్చుకోవచ్చని, నేటి ఆధునిక సమాజంలో మినిషి అవసరమైన దానికన్నా ఎక్కువగా అలోచిస్తున్నాడని, అనవసరంగా పరుగులు పెడుతున్నాడని అన్నారు. మనం వేరే ఇంకెవ్వరితోనూ పొల్చుకోవడం తగదని, మనలను మనమే మెరుగుపరచుకోవడంలోనే ఆనందం ఉందని తెలిపారు. ఆధునిక పరిజ్ఞానం వల్ల శారీరక శ్రమ భాగా చేసుకోవడం మంచిదని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో, వివిధ దేశాల్లో ఉన్న పోలీసింగ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్, జిల్లా సీఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## జక్కాపూర్ సరిహద్దులో వాహనాల తనిఖీ

**చిన్నకోడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో మండల సరిహద్దు గ్రామాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందని ఎస్ఐ సుభాష్‌గౌడ్ అన్నారు. సీపీ అదేశాల మేరకు చిన్నకోడూరు పోలీసు స్టేషన్ పరిధిలోని జక్కాపూర్ గ్రామ సరిహద్దుల్లో మంగళవారం వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకు మంచి డబ్బులు తీసుకవెళ్తే ఎలాంటి రసీదు లేకపోతు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనాల తనిఖీకి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

# జహీరాబాద్ నిధులను సిద్దిపేటకు తరలిస్తున్న మంత్రి

**మాజీ మంత్రి చంద్రశేఖర్‌రావు**



మాట్లాడుతున్న చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
జహీరాబాద్ ప్రాంతంలోని వివిధ పరిశ్రమల నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు తన నియోజకవర్గమైన సిద్దిపేటకు తరలిస్తూ అక్కడ అభివృద్ధి చేసుకుంటున్నారని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ విమర్శించారు. వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బూచినెల్లి, సత్వార్, చిరాగ్‌పల్లి, హోతి(బి), గోవింద్‌పూర్, కాశింపూర్ గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంత అమాయక ప్రజలను అలుసుగా, అవకాశంగా తీసుకుని స్థానిక పరిశ్రమల నుంచి సిఎస్ఆర్ నిధులను సిద్దిపేటకు తరలిస్తూ జహీరాబాద్ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను పెంచితే బిఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులు పెంచారని ఆరోపించారు. స్థానిక పరిశ్రమలు కొన్ని టాక్స్ కట్టకుండా ప్రభుత్వానికి నష్టం చేస్తున్నాయని, టాక్స్ అడిగిన బూచినెల్లి గ్రామ ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. తనను అసెంబ్లీ తలుపులు తట్టేలేచేయాలని, టాక్స్ మొత్తం వసూలు చేసి గ్రామ ఖజానాకు జమచేయిస్తానన్నారు. జహీరాబాద్ ప్రాంతానికి గోదావరి నీళ్ల తెస్తామని హామీ చేసిన మంత్రి హరీష్‌రావు 9 సంవత్సరాలు గుడస్తున్నా నీరు ఎందుకు తేలేదో తెలపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ వ్యక్తి సిద్దిపేటలో పోటీ చేయవచ్చు కాని జహీరాబాద్‌లో నేనేందుకు పోటీ చేయకూడదని మంత్రిని నిలదీశారు. మాయమాటలతో మరో మారు అధికారంలోకి వచ్చేందుకు బిఆర్ఎస్ కుతంత్రాలు పన్నుతోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలుచేసే పథకాలను ప్రజలకు వివరించారు. రైతులకు ఏకకాలంలో 2లక్షల పంట రుణాలను మాఫీ చేస్తామన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులను చంద్రశేఖర్ పార్టీ ఖండువాలు కప్పి కాంగ్రెస్‌లో స్వాగతించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఉజ్వల్ రెడ్డి, ఎంపిపి ఎన్ గిరిధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, జడ్పీటిసి నాగిశెట్టి, వైస్ ఎంపిపి రాములు న్యాల్‌కల్, ఝరాసంగం పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతరావు పాటిల్, రామలింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, అశోక్, అప్పా రావు, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నవీన్, నరేష్ గౌడ్, ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి : జంపన ప్రతాప్



మోయిన్‌ను సత్కరిస్తున్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: కరీంనగర్‌లో జరిగిన మిస్టర్ తెలంగాణ 2023 బాడీ బిల్డింగ్ పోటీలో న్యూబోయిన్‌పల్లి పబ్లిక్ సెక్టార్ కాలనీకి చెందిన సయ్యద్ మోయిన్ (అజ్జు) సత్తా చాటాడు. మిస్టర్ తెలంగాణ 80 కేజీల బాడి బిల్డింగ్ టైటిల్‌లో 2వ స్థానం, పురుషుల ఫిజిక్ టైటిల్ లో 2వ స్థానం సాధించాడు. టైటిల్ సాధించి తిరిగి వచ్చిన సయ్యద్ మోయిన్‌ను కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ తన నివాసంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించి పథకాలు సాధించి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. జంపన ప్రతాప్‌తో పాటు వీఆర్ హాస్పిటల్ ఎండీ నందకిషోర్, ఫకీల్, సిరాజ్, సప్దర్‌లు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న గజ్జల యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : బిఆర్‌కెఆర్ ఆయుర్వేదిక్ ప్రభుత్వ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. బిజెపి నేత వీరమల్ల కేశవరావు సహకారం తో పిజెఆర్ నగర్, ఎల్లమ్మబండ, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య శిబిరా న్ని ప్రారంభించారు. బిజెపి సీనియర్ నాయకులు ఎల్.నరేం దర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రామరాజు, కమలాకర్‌రెడ్డి, నవీన్, ఆర్.కె. చారి, రఘు, రాజు, జితేందర్, రాహుల్, లడ్డు, సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డాక్టర్ మాధవరావు డాక్టర్ల బృందం సుమావరు 250మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర



భరోసా యాత్రలో వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ పార్క్ నుండి ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 60వ రోజు పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి మోడీ ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వడ్డేపల్లి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త ఈ సమయాన్ని అధికార పార్టీ ఆగడాలను ప్రజలకు తెలిపే విధంగా ఉపయో గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల హరీష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, ఉదయ్‌కుమార్, సతీష్‌గౌడ్, హరిప్రసాద్, బానేశ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డ్రైనేజీ సమస్య పరిష్కారం



డ్రైనేజీ సమస్యను పరిష్కరింపజేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: వెస్ట్ మారేడ్‌పల్లిలో డ్రైనేజీ సమస్యను ఎట్టకేలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పరిష్కరించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళింది. సిబ్బంది వచ్చి పనిచేస్తుండగా కార్పొరేటర్ సమస్య పరిష్కారం అయ్యే వరకు అక్కడే ఉండి సమస్య పరిష్కారం అయ్యేలా చేసింది. దీంతో స్థానికులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## బోయిన్‌పల్లి అంబేద్కర్ వ్యవసాయి మార్కెట్ చైర్మన్ పదవి నుంచి తొలగింపు

కంటోన్మెంట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా కొనసాగుతున్న ఆర్. హారికా ఆనంద్‌బాబును పదవి నుంచి తొలగిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర మార్కెట్ చట్టం 1966 సెక్షన్ 5 (11) ప్రకారం మార్కెట్ చైర్పన్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారి చేశారు. ఇలా ఉండగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రధాన అనుచరుడు హారిక భర్త ఆనంద్‌బాబు కావడంతో ఆమెను పదవి నుంచి తొలగించి ఉండవచ్చని భావిస్తున్నారు. కాగా ఈయేడు పిబ్రరిలో చైర్పన్‌గా పదవీ స్వీకారం చేసిన హా రిక ఆనంద్ బాబుకు పదవీ కాలం ఇంకా దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు ఉండగానే పదవీ నుంచి తొలగించారు.

## అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి టిడిపి పోటీ

**టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బిల్డర్ ప్రవీణ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ బిల్డర్ ప్రవీణ్

హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త: పార్టీకి పూర్వవైభవం తేవడానికి కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలని టిడిపి అంబర్‌పేట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బిల్డర్ ప్రవీణ్ పార్టీ కార్యకర్తలకుపిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అంబర్‌పేట్ నుంచి టిడిపి పోటీ చేస్తుందని ఆపార్టీ ఇన్‌ఛార్జ్ బిల్డర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు మంగళవారం అంబర్‌పేట్‌లో నియోజకవర్గ టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పోటీ చేస్తున్నట్లు చెప్పారని తెలిపారు. అంబర్‌పేట్ నియోజకవర్గంలో టిడిపి సానుభూతి పరులు అధికంగా ఉన్నారని ,ఎన్నికల్లో పోటీ చేస్తే వారంతా మద్దతు తెలుపుతారని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు భాస్కర్, కె.రాంచందర్‌గుప్త, పెంటం రాజు అనిల్‌కుమార్, పరుశురాం ,రవిగౌడ్, విజయ్, సత్యనారాయణ, కట్టె రాములు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థలానికే మార్గదర్శకుడు ప్రముఖ నటుడు శ్రీహరిరావు

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : ప్రఖ్యాత నటుడు శ్రీహరిరావు రంగస్థల రంగానికే మార్గదర్శకుడని ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన రంగస్థల నటులు ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయనకు ఘననివాళర్పిస్తూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సీనియర్ నటుడు మల్లాది రమణ మహబూబ్‌నగర్‌లో పద్యనాటకాల విస్తృతికి అశేషంగా కృషిచేసిన మహోన్నత నటుడని కొనియాడారు. సాహితీకిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు శ్రీహరిరావు నాటకరంగానికే కాకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి, సామాజికసేవకు నిలువెత్తు నిదర్శనంగా ఎన్నో కాలనీలకు బస్సు, భూగర్భడ్రైనేజీ తదితర సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ప్రముఖులు వీరేందర్, విజికె.మూర్తి, శివరాంప్రసాద్, సూర్యప్రకాష్, శ్రీనివాసరావు, నందిరాజు లక్ష్మీనారాయణ తదితరులు మాట్లాడుతూ శ్రీహరిరావు కేవలం తన నటనకే పరిమితం కాకుండా తోటి కళాకారులను, యువతను ఇతోధికంగా ప్రోత్సహిస్తూ వారిని ఉన్నతస్థానంలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషిచేసేవా రని ఆయనతో తమకున్న సాన్నిహిత్యాన్ని నెమరువేసుకొని ఘననివాళులర్పించారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్రకమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి**



ఆర్టీసి చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కలిసిన ఆర్టీసి తెలంగాణ టిఎంయు ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసిన అనంతరం పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్రకమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి కోరారు. ఆర్టీసి నూతన చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని థామస్‌రెడ్డిని కలిసి సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కార్మికులకు రావాల్సిన వేతన సవరణ, డీఏ బకాయిలు, బాండ్ల మొత్తాలు, సీసీఎస్, పిఎఫ్ నిధుల కేటాయింపు ఇంకా అనేక ఆర్థిక సమస్యలను ఖచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సంస్థ పురోభివృద్ధికి, కార్మిక సంక్షేమం కోసం చైర్మన్, ఎండి చేసే అంశంలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అదే విధంగా విలీన లక్ష్యం నెరవేరే వరకు ఆర్టీసి టిఎంయు ప్రభుత్వంతో యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతూ పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటుందన్నారు. కార్మికులు సమస్యల విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తప్పక విలీన సమస్యల పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వచ్చేది కాంగ్రెస్ పార్టీ.. ఇస్తుంది ఆరు గ్యారెంటీలు

**సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్**



భగవంతాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్

బేగంపేట అక్టోబరు 10,ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని,ఆరు గ్యారెంటీలను తప్పక ఇస్తుందని సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళ వారం బేగంపేట పరిధిలోని భగ వంతాపూర్‌లో డాక్టర్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు గొప్ప ఆచరణ లో చిప్ప అన్న చందంగా తయారైందని ఆయన ఆరోపించారు.సనత్‌నగర్ నియోజకవర్గం లో ఎన్నో బస్తీలలో నేటికి సరియైన మౌళిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడు తున్నారని అన్నారు.అధికార పార్టీ తీరు ఆర్భాటం గొప్ప అభివృద్ధి శూన్యం అన్న చందంగా ఉందని ఆయన ఎద్దేవా చేసారు.పథకాల పేరుతో కొందరికే లబ్ధి చేకూరుతుందని,అది కూడా అధికార పార్టీకి చెందిన వారికే దక్కుతున్నాయని,అర్హులకు అందడం లేదని ఆయన దుయ్య బట్టారు. ఈ పాదయాత్రలో కిరణ్,కమల్‌రాజ్,మణిమాల,రమేష్ పాల్గొన్నారు.

## పాతబస్తీలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

యాకుత్‌పుర,అక్టోబరు 10 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఆధార్ కార్డు నమోదు చేసే సెంటర్ లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.ప్రస్తుతం చాంద్రాయణగుట్ట,చార్మినార్,బహదూర్‌పుర,యాకుత్‌పుర నియోజకవర్గాలలో ఎక్కడ ఆధార్ కార్డు నమోదు చేసే కేంద్రం లేదు.మలక్‌పేట్ నియోజకవర్గం సీతారాంబాగ్‌లో ఉన్న ఆధార్ సెంటర్ పాతబస్తీ ప్రజలు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది.పాతనగరంలోని చాంద్రాయణగుట్ట, చార్మినార్,యాకుత్‌పుర,బహదూర్‌పుర నియోజకవర్గాలలో లక్షలాది మంది ప్రజలు ఉన్నారు. మూసారాంబాగ్‌లో ఉన్న ఆధార్ కార్డు కేంద్రానికి ప్రజలు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.పాతబస్తీ గౌలిపురలోని మిత్రక్లబ్, అలియాబాద్‌లోని పూల్‌బాగ్ చమన్ మైదానంలో ఆధార్ కార్డు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బి.రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.నాలుగు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.పాతబస్తీలో ఎక్కువ శాతం పేద ప్రజలు ఉన్నారని,దూర ప్రాంతాలలో ఉన్న ఆధార్ కార్డు నమోదు చేసే సెంటర్‌కు వెళుతుతున్న సమయంలో డబ్బులు ఖర్చు అవుతున్నాయని,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాతబస్తీలో ఆధార్ కార్డు సెంటర్‌ను నెలకొల్పాలని రమేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రశాంత్‌నగర్‌లో శ్రావణి హాస్పిటల్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుఖశాంత్ ఆధ్వర్యంలో వారి హాస్పిటల్ దగ్గర మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, బాడీఫ్యాట్, బాడీమాస్ ఇండెక్స్, ఈసీజీ మొదలగు వైద్య పరీక్షలు, శ్రావణి హాస్పిటల్స్ వారి ద్వారా డాక్టర్ సుఖశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 110మంది సభ్యులకు ఈ శిబిరానికి హాజరై తమకు సంబంధిత వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు. ఇందులో మన సమాజ సభ్యులు కూడా 20మంది వరకు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటువంటి సేవా కార్యక్రమం మన వీరశైవ లింగాయత్ సమాజం కూకట్‌పల్లి తరఫున మన ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుఖశాంత్ నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు.

## హత్తుకునే సన్నివేశాల సందేశాత్మకం-క్రాంతి నాటకం



రవీంద్రభారతి, అక్టోబరు 10 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, క్రియేటివ్ థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ రచయిత్రి మెర్సీ మార్గరెట్ రచన, నాటకీకరణ, అజయ్ మంకెనపల్లి డిజైన్ స్కీనోగ్రఫీ, కావలి వీరమనోహార్ దర్శకత్వంలో రూపొందిన క్రాంతి నాటకం ప్రేక్షకుల హృదయాలకు హత్తుకుపోయే అద్భుత సన్నివేశాలు, సంగీతం, దృశ్యీకరణ, కళ్లుమిరుమిట్లు గొలిపే రంగురంగుల లైటింగ్, సెట్టింగ్స్ అన్నింటికీమించి ఆయా పాత్రల్లో జీవించిన యువత కుదిర్, లక్ష్మీనారాయణ, రంజిత్, ఈశ్వర్, చరణ్, కుమారస్వామి, శ్రీనాథ్, త్రివేణి, శివ, వరలక్ష్మి, కృష్ణ, విశ్వాతేజ ఆయా పాత్రల్లో జీవించి మెప్పించి సందేశాత్మకంగా సాగిన క్రాంతి నాటకం ఆహూతులను ఎంతగానో అలరించి, రంజింపజేసి తన్మయత్వంలో ఓలలా డించింది. కథాంశంలోకి వెళితే మార్పు ఈ రోజుల్లో, ప్రజల్లో, చదువుకున్న విద్యావంతుల్లో ఎంతవరకు వచ్చింది? కులాలు, మతాల మధ్య వైదుర్యాలు, మానవత్వం, సమసమాజం నిజంగా ఈ నేలమీద, అందరికీ ఒకేలా ఉందా?? అని వల్లెవేసుకుంటూ పోతే నేటికీ ఆనాటి పెద్దయ్యదొరల క్రూరత్వం, అన్యాయానికి వ్యతిరేకంగా విప్లవాత్మక ఉద్యమాన్ని ఒక యువకుడు ఎలా నడిపించాడు? చివరికి దౌర్జన్యాన్ని ఎలా ముగించాడు?? అనే ప్రధాన కథ చుట్టూ తిరిగే కథే క్రాంతి నాటకం. ప్రతీఒక్కరూ తప్పక చూసి స్ఫూర్తిని పొందాల్సిన సందేశమే నాటక ఇతివృత్తం అందర్నీ ఆకట్టుకుందనడంలో సందేహంలేదు.

## రోగ్య, భద్రతా పథకం జిఓ విడుదలపై సిఎంకు కృతజ్ఞతలు

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 10ప్రభాతవార్త: రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య, భద్రతా పథకంపై జి.ఓ విడుదల చేయడం పట్ల తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ముఖ్య మంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాంపల్లి లోని టిఎన్‌జిఓ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు,ఇటు ప్రభుత్వం ఉద్యోగులు, సామాన్యులు ఆయురోగ్యాలతో ఉండాలన్నారు. యూనివర్సిటి ఉద్యోగులకు,లైబ్రరీ, అగ్రికల్చర్, మార్కెటింగ్ ఉద్యోగులకు కూడా ఆరోగ్య పథకం అమలు చేయాలని కోరారు.

## జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని ఆదుకుంటాం

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



దత్తాత్రేయ కుమార్తెకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: సీనియర్ జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు దత్తాత్రేయ చిన్న కుమార్తె హారిణి రష్యాలో మెడిసిన్ విద్యాభ్యాసం పూర్తి చేయడానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాలేరు వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ తాను జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్‌గా వ్యవహరించిన నాటినుండి దత్తాత్రేయతో తనకు మంచి పరిచయం ఉంద న్నారు. నిరంతరం వార్తల సేకరణలో ఆయన ముం దుంటూ క్రమశిక్షణతో పనిచేసేవారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ కుమార్తెను ఆశీర్వదిస్తూ కష్టపడి చదివి ఉత్తమ వైద్యురాలుగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందాలని పేర్కొన్నారు.

## రికాబ్‌గంజ్‌లో అన్నదానం



చార్మినార్,అక్టోబరు 10 ప్రభాతవార్త : అశోక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పాతబస్తీ రికాబ్‌గంజ్‌లో అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ కుంభమేళ అగ్రవాల్ బంధు వ్యవస్థాపకులు స్వర్గీయ అశోక్ కుమార్ అగర్వాల్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామని తెలిపారు.అశోక్ ఫౌండేషన్ ప్రతినిధులు అనూప్ అగర్వాల్,రవీంద్ర కుమార్ నార్‌నౌల్, రాజ్‌కుమార్ భట్టడ్,పవన్ భట్టడ్, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, అక్టోబరు 10 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు పాతబస్తీలోని జెహరానగర్,మీరాలంమండి,పురానీహవేలి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి అధికారులు తెలిపారు.

## బిఎస్పీ గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారిగా మూల రామ్‌చరణ్‌దాస్



బిఎస్పీ రాష్ట్రాధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌తో రామ్‌చరణ్‌దాస్, రమేష్ తదితర నాయకులు

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : బహుజన సమాజ్ పార్టీ బిఎస్పీ గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారిగా మూల రామ్‌చరణ్ దాస్‌ను బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నియమిం చినట్లు గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చాట్ల చిరంజీవి తెలి పారు. ప్రస్తుతం బిఎస్పీ చార్మినార్ నియోజకవర్గం అధ్యక్షుడుగా ఉన్న రామ్‌చరణ్‌దాస్‌ను జిల్లా కోశాధికారిగా నియమించడం వల్ల పాతనగరంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని ప్రకటించారు. అలాగే చాంద్రాయణ్‌గుట్ట ఉప్పుగూడకు చెందిన కె.రమేష్‌ను గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ గ్రేటర్ హైదరాబాద్ నూతన కోశాధికారి, కార్యదర్శులుగా నియమితులైన ఎం.రామ్‌చరణ్‌దాస్, కె.రమేష్‌లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు, జిల్లా అధ్యక్షుడు చాట్ల చిరంజీవికి ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి తమవంతు సంపూర్ణ కృషిచేస్తామని హామీనిచ్చారు.

## రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం

**ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ**



అభివాదం చేస్తున్న వరప్రసాద్, జాన్‌మాస్క్, మాధవరావు

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: మహిళా సాధికారతే లక్ష్యంగా నౌహీరా షేక్ స్థాపించిన పార్టీ ఆలిండియా ఎంపవర్మెంట్ పార్టీ అని ఆపార్టీ కోర్‌కమిటీ కన్వీనర్ వరప్రసాద్ తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలలోన ఆయన మాట్లాడుతూ 2017లో హీరాగ్రూప్ అధినేత నౌహీరాషేక్ స్థాపించిన ఈపార్టీ కర్ణాటకలో గత ఎన్నికలలో 224 నియోజకవర్గాలలో పోటీ చేసి అత్యధిక ఓట్లశాతాన్ని సాధించిందన్నారు.అలాగే అక్కడ మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో సర్పంచ్‌లను గెలుచుకుందన్నారు. అదేస్ఫూర్తితో వచ్చే తెలంగాణ రాష్ట్ర ఎన్నికలల్లో 119 నియోజకవర్గాలల్లో మహిళా ఎంపవర్మెంట్ పార్టీ పోటీ చేస్తుందన్నారు. తమ అధినేత్రి ఎన్నో అవమానాలకు గురిచేసినా ఆకలినైనా భరిస్తాం..అవమానాన్ని సహించం అన్న నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. రానున్న తెలంగాణ ఎన్నికలల్లో మహిళలకు 50శాతం తెలంగాణ ఉద్యమకారులకు 20శాతం, ఎస్ఎస్టి మైనార్టీ మేధావులకు 20శాతం రైతులకు, నిరుద్యోగులకు పదిశాతం టికెట్లు కేటాయిస్తామన్నారు. తమ పార్టీ అధికారంతోకి వచ్చాక రైతుభీమాను అరవైసంవత్సరాలకు పరిమితం చేయకుండా జీవిత కాలం వరకు వర్తింపజేస్తామన్నారు. ఉచిత విద్యుత్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అందిరికీ ఇస్తామన్నారు. అలాగే తదుపరి సమావేశంలో తమ పూర్తి మేనిఫెస్టో ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జాన్‌మాస్క్, పార్టీ న్యాయ సలహాదారుడు ఆర్‌మాధవరావు, డాక్టర్ మీనాక్షీ పద్మనాభం, తారా, న్యాయవాదులు దీపా నాగమంజరి, పజశారద తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను ఒంటరివారు కానివ్వం

**తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి**

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : వృద్ధాప్యములో ఉన్నవారు తద్వారా వచ్చే మానసిక రుగ్మతలకు గురైనవారు ఒంటరివారు కాదని, వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో న్యాయ సేవాసంస్థలు ముందుంటాయని, వారు సమాజంలో సముచిత న్యాయం పొందడానికి తగిన సహాయ సహకారాలు అందేలా చూస్తామని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి భరోసానిచ్చారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థవారి పథకం వృద్ధులు–న్యాయసేవలులో భాగంగా ఫాతిమా ఓల్డ్‌యేజ్ హోంలో దాతలు కేరింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్, హైదరాబాద్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఉమ్మడి సహకారంతో ఏర్పాటుచేసిన ఆల్కలైన్ వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోవర్ధన్‌రెడ్డి వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి, లీగల్ సర్వీసెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రేమావతి మాట్లాడుతూ వృద్ధులకు ఏవైనా సమస్యలుంటే దగ్గరలోని లీగల్ సర్వీసెస్ సంస్థను సంప్రదించాలని నిర్వాహకులకు సూచించారు. కోఆర్డినేటర్ అబ్దుల్ వాసె, హోం కార్యదర్శి వాసెఫ్, రజాక్ తదితర పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైభవంగా ద వాయిస్ ఆఫ్ కళావేదిక సింగింగ్ ఛాలెంజ్

రవీంద్రభారతి, అక్టోబరు 10 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్, ప్రఖ్యాత సాంస్కృతిక సేవాసంస్థ కళావేదిక ఆధ్వర్యంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ కౌన్సిల్ పూర్వ ఛైర్మన్, సినీనిర్మాత, కళావేదిక వ్యవస్థాపక ఛైర్మన్ ఆర్.వి.రమణమూర్తి సంస్మరణార్థం ఈరోజు రేపు 11, 12 తేదీల్లో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ద వాయిస్ ఆఫ్ కళావేదిక సింగింగ్ ఛాలెంజ్‌ను రెండురోజులపాటు కళావేదిక కార్యదర్శి, ఆర్.వి.రమణమూర్తి కుమార్తె రాయవరపు భువన మీడియాకు తెలిపారు. ఈ ఛాలెంజ్‌లో విజేతలైన నలుగురికి వాయిస్ ఆఫ్ కళావేదిక 2023 బిరుదును ప్రదానం చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ సభాధ్యక్షతన జరిగే ఈ సింగింగ్ ఛాలెంజ్ ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రారంభకులుగా డా. సముద్రాల వేణుగోపాలాచారి, ఆత్మీయ అతిథులుగా కె.ఎల్.దామోదర్ ప్రసాద్, కె.అనుపమ్‌రెడ్డి, కె.ఎం.రాధాకృష్ణణ్, జి.రామ్‌బాబు తదితరులు పాల్గొంటారని భువన వివరించారు. అధికసంఖ్యలో సినీసంగీత ప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి, పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆసాంతం తిలకించి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ముచ్చర్ల జీవితం తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో గొప్ప పాత్ర పోషించారు



సభలో ప్రసంగిస్తున్న ఆకునూరి మురళి, వినాయకరెడ్డి, శ్రీధర్, పాశం యాదగిరి, విమలక్క, పృథ్వీ తదితరులు

సైఫాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా తొలి, మలి దశ ఉద్యమాల్లో ముచ్చర్ల సత్యనారాయణ పాల్గొన్నారని కాకతీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు ఎ.వినాయక్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ కోసం పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారని చెప్పారు. ముచ్చర్ల సత్యనారాయణ:స్మారకోపన్యాస కమిటీ నిర్వహణలో ముచ్చర్ల 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ గతం, వర్తమానం–ముచ్చర్ల పాత్ర'పై జరిగిన సత్యనారాయణ స్మారకోపన్యాసం ఆయన చేశారు. తెలంగాణ రాష్ట్రం సాకారం కావాలంటే గత ఉద్యమాల్లో ఎందుకు విఫలమయ్యామో తెలుసుకోవాలన్నారు. ముచ్చర్ల తన మాటలు, పాటలు, సాహిత్యం ద్వారా తెలంగాణ ఉద్యమంపై ప్రజలను చైతన్యవంతం చేశారని ఆయన కొనియాడారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ ముచ్చర్ల స్కూల్ స్థాయిలో పాటలు రచించి పాడారని, తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న ఆంధ్రవారిపై తిరుగుబాటు చేశారని, సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి స్థాయికి ఎదిగారన్నారు. పేదల పట్ల స్పందించిన ఆయన ఎన్టీఆర్‌ను, ఆదిపత్యాన్ని సైతం ఎదరించారని, విద్య, భూమి, నిరుద్యోగం తదితర అంశాలపైన కూడా పోరాటాలు చేశారని మురళి గుర్తు చేశారు. సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి మాట్లాడుతూ సత్యనారాయణ రోజు పోరాటాలను చేసేవారని తెలంగాణ ఉద్యమ చరిత్రలో అసలైన పోరాట యోధుల పేర్లు గల్లంతు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన ఎఐసిసి నాయకురాలు సోనియాగాంధీ పేరును కెసిఆర్ ఉచ్ఛరించడం లేదని, తెలంగాణ కోసం ఉద్యమించిన సుష్మస్వరాజ్ పేరును బిజెపి వారే ఎత్తడం లేదని, ఇలా ఎంతోమంది ఉన్నారన్నారు. తెలంగాణను ఎదిరించిన వారు మంత్రులైనారని, నాడు, నేడు పాలన ఒక్కటేనని, ఏజెంట్లు పాలనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ సభకు డా.సంగంరెడ్డి పృథ్వీరాజ్ అధ్యక్షత వహించగా ప్రముఖ జర్నలిస్టు మాడభూషి శ్రీధర్, విమలక్క, దురువు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి

**-నందిగామలో తనిఖీలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్**



నందిగామ పారిశ్రామిక ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయం పాత జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**నందిగామ అక్టోబర్10,ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు కావడంతో శంషాబాద్ ఏసిపి రాంచందర్ రావు ఆధ్వర్యంలో నందిగామ సర్కిల్ ఇన్స్ పెక్టర్ సురేష్ మంగళవారం నందిగామ పారిశ్రామిక ప్రాంతంలోని అయ్యప్ప దేవాలయం వద్ద పాత జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్ పెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రక్రియ నియమాలు అమలులోకి వచ్చినందున ఎవరైన ప్రజలు తమ నగదును ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకొని ప్రమాణం చేస్తే అది ఎన్నికల నియమావళి ప్రకారం చట్టవిరుద్ధంగా భావించి అట్టి నగదును స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని ప్రజలు అట్టి ఎన్నికల నియమావళిని పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

## ఉప్పల వెంకటేష్‌ను కలిసిన పలువురు నాయకులు



**తలకొండపల్లి అక్టోబర్10,ప్రభాతవార్త :**
రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఉప్పల వెంకటేష్‌ను తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉప్పల వెంకటేష్‌ను కలిసిన వారిలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గైడ్,గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదయ్య,గ్రామ అధ్యక్షుడు చిన్న హరి మోహన్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, లక్ష్మి వెంకటేశ్వర దేవాలయ మాజీ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,నూతన చైర్మన్ రాఘవేందర్ గౌడ్,కమిటీ సభ్యులు మాదు అంజిరెడ్డి,కటికల కొమురయ్య,బైండ్ల రామదాసు,తిరుపతయ్య,వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,బీఆర్ఎస్ నాయకులు సప్పిడి పాండు ,తదితరులు పాల్గొన్నారు.

## ఏది ఏమైనా బరిలో ఉండాల్సిందే



**తలకొండపల్లి అక్టోబర్10,ప్రభాతవార్త :**
పార్టీ కోసం కష్టపడ్డ నాయకుల,కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేల నిర్ణయాలు తీసుకొని కార్యకర్తలను కష్టాలోకి నెట్టోద్దు అని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పార్టీ కార్యకర్తలు,అభిమానులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై నాయకులు,అభిమానులతో పలు విషయాలను చర్చించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నాయకులు మాట్లాడుతూ....పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఅని పూర్తి నైరాశ్యంలో ఉన్న పార్టీకి ప్రాణం పోసినా నాయకుడు అని కార్యకర్తల ప్రతి ఆపదలో తోడున్న నాయకుడు అని పేర్కొన్నారు.పార్టీ అధిష్టానం కార్యకర్తల అభిప్రాయాలను లెక్కలోకి తీసుకొని టికెట్ కేటాయింపులో పునరాలోచించుకోవాలని గెలిచే సీటును కోల్పోవద్దుని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులు,కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సైరన్ మోత మోగింది

**-ఉలిక్కిపడ్డ రాజకీయ పార్టీలు**

**-యుద్ధప్రాదిపదికన ఫ్లెక్సీబ్యానర్లు,హోర్డింగులు తొలగింపు**



చాకలిధనిగుట్ట తండాలో జెపి దర్గా వెళ్లే దారిలో ఫ్లెక్సీ బ్యానర్లు తొలగిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

**నందిగామ అక్టోబర్10,ప్రభాతవార్త :**
ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న ఎన్నికల నోటిఫికేషన్ కేంద్ర ఎన్నికల కమీషన్ సోమవారం మధ్యాహ్నం ప్రకటించడంతో ఆయా రాజకీయ పార్టీలు ఉలిక్కిపడ్డాయి.ఇప్పటికే షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రధానంగా నందిగామ మండలంలో కాంగ్రెస్-బిఆర్ఎస్ పార్టీలు నువ్వానేనా రీతిలో పోటా పోటీగా ప్రచారం జరగడంతో ఆయా పార్టీలలో మరింత అలజడి పెరిగింది.ఆరు మాసాలుగా ఎదురూ చూస్తున్న సాధారన అసెంబ్లీ ఎన్నికలు సైరన్ మ్రోగుతున్నాయి.ఎన్నికల నోటిఫికేషన్ త్వరగా ప్రకటించడంతో రాజకీయ వర్గాలలో ఉత్సాహం,ఆనందం,ఆసక్తి పెరిగిపోయినట్లు కనిపిస్తుంది.ఎన్నికల కోడ్ కూయడంతో ఎంపిడివో బాల్ రెడ్డి నేతృత్వంలో మండలంలోని ఆయా గ్రామాలలోని కాంగ్రెస్,బీఆర్ఎస్ ,బిజెపి ,ఎంఎస్‌పి,బీఎస్పీ,టిడిపి పార్టీలకు చెందిన ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగ్‌లు,పంచాయీ సిబ్బంది చెత తొలగింపజేశారు.పబ్లిక్ ప్రదేశాల్లో,రోడ్ల వెంబడి ముఖ్యకూడళ్ల వద్ద,ప్రైవేటు బిల్డింగ్,ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఢీ అంటే ఢీ అంటున్న కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు సై అంటుండగా మూడవ పార్టీ బిజెపి ఇంకా తెరపైకి రాలేదు.ఏది ఏమైనా ఎన్నికలు సజావుగా ,ప్రశాంతంగా జరగాలని సంబంధిత అధికారులు ఇప్పటికే సంబంధిత అధికారులను ,సిబ్బందిని అప్రమత్తం చేశారు.

## చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**శంకర్‌పల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా గెలుపు ఖాయమని శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడిక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తామంతా టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపు కోసం కలికట్టుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీలో స్థానికులకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకుడు ఉదయ్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్, నాయకులు దేవుళ్ల నాయక్, ఎజాస్, రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

**క్రీడాకారులకు సమర్థవంతమైన నిబద్ధతను అందిస్తుంది**

శామీర్‌పేట అక్టోబర్10,ప్రభాతవార్త : క్రికెట్ వరల్డ్ కప్ ప్రారంభం అవ్వడంతో క్రికెట్ ప్రేమికులు భారత జట్టుకు మద్దతుగా నిలుస్తున్నారు.దేశంలో ప్రీమియర్ టెక్-బేస్డ్,ఆన్ డిమాండ్ లాజిస్టిక్స్ కంపెనీ పోర్టర్,ఈ ప్రేమ, అభిరుచి,తిరుగులేని మద్దతను మరింత వేడుకగా ఆచరించుకునేందుకు తన క్యాంపెయిన్‌ను ప్రారంభించింది.క్రీడల సమయంలో డిజిటల్ ప్లాట్‌ఫారాలపై ప్రసారం చేసేందుకు క్యాంపెయిన్‌లో మూడు ఆహ్లాదకరమైన వాణిజ్య ప్రకటనలను సిద్ధం చేసింది.ఇవి వేగవంతమైన ,సమర్థవంతమైన డెలివరీలను నిర్ధారించడంలో పోర్టర్ కట్టుదిట్టంగా అనుసరిస్తున్న నిబద్ధతను హైలెట్ చేస్తామని వెల్లడించింది.

# ఎమ్మెల్యేకు.. ముదిరాజ్‌లు అంటే అంత చులకనా?

**- షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షుడు అంచ రాములు**
**- ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మానానికి రూ.50 ప్రకటించిన ఎమ్మెల్యే**
**- తిరస్కరిస్తున్నమంటూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ముదిరాజులు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 10, (ప్రభాతవార్త) :**
గత రెండు పర్యాయాలు ముదిరాజ్‌లను మభ్యపెడుతూ కేవలం ఓటు బ్యాంక్‌గా భావించి గెలుపొందిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ముదిరాజ్‌లు అంటే అంత చులకననా....? అంటూ షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షుడు అంచ రాములు ప్రశ్నించారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని సిద్ధార్థ ఆసుపత్రి సమీపంలోని ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షుడు అంచ రాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముదిరాజ్ కులస్థులస్థుల సహకారంతోనే ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గత రెండు పర్యాయాలు గెలుపొందారని కానీ నేడు ఆ ముదిరాజ్‌లనే చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సార్లు ముదిరాజ్ సంఘానికి ఒక కమ్యూనిటీ భవనం కట్టించామని అడిగితే నేటి వరకు కూడా మంజూరు చేయలేకపోయారని ఆయన అన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో ముదిరాజులకు రూ.50 లక్షలు మంజూరు చేశామంటు సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతున్నారని, కానీ ఈ విషయమై తమ ముదిరాజ్ సంఘం పెద్దలను సంప్రదించకుండా సోషల్ మీడియాల్లో ఇష్టానుసారంగా పోస్టులు పెట్టడం భావ్యం కాదని ఆయన హెచ్చరించారు. అయిన ఇతర కులస్థులకు ఇవ్వడానికి తమరి వద్ద ప్రభుత్వం వద్ద భూములు ఉంటాయి, డబ్బులు ఉంటాయి కాని తమరి వెంటే తిరిగే ముదిరాజ్‌లకు ఇవ్వడానికి మాత్రం తమరీ మనస్సు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో సుమారు 58 వేల జనాభా ఉన్న తమపై తమరీకి ఎందుకు అంత చులకనా భావం ఉందో తమకు తెలియదని, మీరు ప్రకటించిన రూ.50 లక్షలు మాకు వద్దు అని ఆయన ఖారాఖండిగా తెల్చిచెప్పారు. మా ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం మాకు కమ్యూనిటీ భవనం మంజూరు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో మీ ఓటమికి ముదిరాజ్‌లు అందరు ఏకమైన ఉద్యమిస్తారని ఆయన అన్నారు. ముదిరాజ్‌ల ఐక్యత కోసం, అబివృద్ధి కోసం అందరు ఏకమై పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు. గత రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన ముదిరాజ్ సభ విజయవంతం కావడంతో ముదిరాజ్‌లంతా ఏకమైపోతున్నారన్న భయంతోనే నేడు ఈ డబ్బులు విడుదల చేస్తున్నామని అంటున్నారని ఆయన అన్నారు. ఇకనైనా ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన ఈ మీడియా సమావేశం ద్వార ఎమ్మెల్యేను కోరారు. ఈ సమావేశంలో మంగ వెంకటేష్, అంజయ్య , కొండే యాదయ్య, అందె పైలయ్య, తుమ్మల గోపాల్, నల్లమోని శ్రీధర్, కుడుముల బాలరాజ్, పడల గిరిబాబు, బైరమోని సతీష్, చెవుల రవి, బుద్ద నర్సింహులు, తోటపల్లి లక్ష్మయ్య, మంగ మధు, రాము, తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పానికి అందించారు ‘ స్నేహ హస్తం’

**-పోలీస్ ఉద్యోగార్థులకు వరంలా పనిచేసిన ఉచిత శిక్షణ**
**-సత్ఫలితాలు ఇచ్చిన సీఐ చరమందరాజు మెలుకువలు**
**-శిక్షణ పొందిన వారిలో 10మందికి ఉద్యోగాలు**
**-స్నేహహస్తం సేవలపై ప్రముఖుల ప్రశంసలు**



శిక్షణలో మెలుకువలు నేర్పిస్తున్న సీఐ గజ్జె చరమందరాజు (పాతచిత్రం)

**ఆమనగల్లు, అక్టోబర్10, ప్రభాతవార్త:**
సంకల్ప బలానికి ప్రోత్సాహం తోడైతే విజయం సులువుగా లభిస్తుందని చాటారు నిరుద్యోగ యువత. సాధించాలనే పట్టుదల, కృషి ఉండి క్రమశిక్షణ తోడైతే కన్న కలలు సాకారం చేసుకోవచ్చని నిరూపించారు. ఆర్థిక స్థోమత లేక శిక్షణ కేంద్రాలకు వెళ్ళలేకుండా నిరుత్సాహానికి లోనవుతున్న తరుణంలో ‘స్నేహ హస్తం ఫౌండేషన్’ మేము ఉన్నామంటూ చేయూతనందించి పోలీసు అభ్యర్థులను రాటు దేల్చారు. స్నేహ హస్తం వెన్నుదన్నుగా ఉంటూ శిక్షణలో నేర్పించిన మెలుకువలపై పట్టు సాధించిన యువత పోలీసు రిక్రీట్‌మెంట్‌లో విజయం సాధించి మెప్పించారు. వివరాలలోకి వెళితే... ఆమనగల్లు పట్టణానికి చెందిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి బ్యాచ్‌కు చెందిన నాటి బాల్యమిత్రులు జన్మభూమికి మావంతు సేవ పేరిట ‘స్నేహహస్తం ఫౌండేషన్’ ఏర్పాటు చేశారు. గజ్జె చరమందరాజు (నల్గొండ జిల్లా విజిలెన్సు సీఐ) ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడిగా, తల్లోజు చంద్రశేఖర్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా లింగంపల్లి ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా పెరికేటి యాదయ్యలతోపాటు వివిధ రంగాలలో స్థిరపడిన బాల్య మిత్ర బృందంతో కలిసి ఫౌండేషన్ స్థాపించారు. ఫౌండేషన్ ద్వారా కష్టాలలో ఉన్న నాటి బాల్యమిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఇదే క్రమంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం పోలీసుశాఖలో ఎస్సై, కానిస్టేబుళ్ళ నియామక ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడడంతో గ్రామీణ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇవ్వాలనీ సీఐ చరమందరాజు ఆలోచనకు అంకుర్పారణ జరిగింది. స్నేహహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆర్థిక స్థోమతతో ఇబ్బందులు పడుతున్న ఎంతోమంది నిరుద్యోగ యువతీయువకులు స్నేహాహస్తం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణలో చేరిపోయారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని మైదాన ప్రాంతంలో ఫిజికల్ ట్రెనింగ్‌కు కావాలసిన సౌకర్యాలు కల్పించి నిత్యం శిక్షణ ఇచ్చారు. రన్నింగ్, షాట్‌ఫుట్, లాంగ్‌జంప్, హైజంప్ వంటి ఫిజికల్ విభాగంలో ప్రత్యేక శిక్షణ అందించారు. నిరుద్యోగ యువతీయువకులు తెల్లవారుజామునే మైదానానికి చేరుకుని శిక్షణలో పాల్గొనేవారు. సీఐ చరమందరాజు ఎప్పటికప్పుడూ శిక్షణ కేంద్రాన్ని సందర్శిస్తూ లోపాలు గుర్తించి వాటిని సరిదిద్దుతూ విలువైన మెలుకువలు అందిస్తూ వారి నైపుణ్యాలకు మరింత పదును పెట్టేవారు. అంతే కాకుండా వ్రాతపరీక్షలపై కూడా పట్టు సాధించేందుకు విలువైన పుస్తకాలు, డిక్షనరీలను అందించి నిష్ణాతులతో తరగతులు నిర్వర్తిస్తూ శిక్షణ ఇప్పించారు. ఎప్పటికప్పుడూ పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభాపాటవాలను, నైపుణ్యాలను తెలుసుకుంటుండేవారు. ఈశిక్షణను దాదాపు 40మంది వరకు సద్వినియోగం చేసుకుని నిత్యం శిక్షణకు హాజరైనారు. స్నేహ్ హస్తం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం పోలీసు ఉద్యోగార్థులకు వరంలా మారింది. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ లక్ష్య సాధన వైపు శ్రమించారు. ఫౌండేషన్ అందించిన శిక్షణ, ఆత్మవిశ్వాసంతో పోలీస్ రిక్రీట్‌మెంట్‌కు హాజరై యువతీయువకులు చివరికి పోలీసు రిక్రీట్‌మెంట్‌లో మంచి ప్రతిభ కనబర్చి 10మంది పోలీసు కానిస్టేబుళ్ళ ఉద్యోగాలు సాధించి ఫౌండేషన్ ఆశయాన్ని నెరవేర్చారు. శిక్షణ పొందిన వారిలో ఆమని ఎక్స్ జ్ కానిస్టేబుల్,ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాలను మల్లిక దయానా, కదారి మహేశ్, గజ్జె శివ, సతీష్, టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్ వి, శివ, ఒగ్గు మల్లేశ్, మహేశ్, రవిందర్ సివిల్, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న నిరుద్యోగ యువత మొదటి ప్రయత్నంలోనే 10మంది నిరుద్యోగులు పోలీసు కానిస్టేబుళ్ళ ఉద్యోగాలు సాధించడంతో శిక్షణ అందించిన స్నేహహస్తం ఫౌండేషన్‌పై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. హ్యాట్సాఫ్ స్నేహహస్తం ఫౌండేషన్...

# శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ఎన్నికల కోడ్ అమలు షురూ

**-ఫ్లెక్సీలు, కటౌట్‌లు,హోర్డింగ్స్ తొలగింపులు**
**-వాల్‌రైటింగ్స్ చెరిపి వేస్తున్న వైనం**
**-మున్సిపల్, గ్రామపంచాయతీల సిబ్బంది వాటిని తొలగించే పనిలో ఉన్న పరిస్థితి**



మురహరిపల్లి,తుర్కపల్లి గ్రామాల పరిధిలో ఫ్లెక్సీలను తొలగించటానికి, వాల్‌రైటింగ్‌ను చెడిపేస్తున్న సిబ్బంది దృశ్యం



శామీర్‌పేట సెలబ్రిటీ రాజీవ్‌రహదారి పక్కన ఉన్న ఓఆర్ఆర్ సర్కిల్ వద్ద కటౌట్‌ను తొలగిస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త**
తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగ ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల కోడ్ రావటంతో సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఫ్లెక్సీలను, కటౌట్‌లను, బ్యానర్స్‌ను తొలగించటంతో పాటు వాల్‌రైటింగ్స్‌ను కూడ చెడిపివేస్తున్నారు. మంగళవారం శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో పలు చోట్ల ఫ్లెక్సీలను, కటౌట్‌లను తొలగించారు. వివిధ వార్డులు,గ్రామాల్లో ఉన్న వాటిని తొలగించటంతో పాటు వాల్‌రైటింగ్స్‌ను కూడ చెడిపివేయటానికి సిబ్బంది రంగంలోకి దిగారు. శామీర్‌పేట మండలంలోని రాజీవ్‌రహదారిన రూట్‌లో ఉన్న ఫ్లెక్సీలను, కటౌట్‌లను మున్సిపల్, గ్రామపంచాయతీల సిబ్బంది తొలగించటానికి శ్రీకారం చుట్టారు. రాజకీయ నాయకుల గోడల రాతలను కూడ చెడిపివేస్తున్నారు. అదే విధంగ కొన్ని చోట్ల హోర్డింగ్‌లు ఉన్నందున వాటి తొలగించటానికి కూడ చర్యలు తీసుకుంటున్నామని, యజమానులకు సమాచారం అందించినట్లు వెంటనే వాటిని తొలగించటం జరుగుతుందని మున్సిపల్, గ్రామపంచాయతీల సంబంధిత అధికారులు, సిబ్బంది పేర్కొనటం జరుగుతుంది. సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో ఎన్నికల కోడ్ రావటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై వాటిని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. తూంకుంట మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో, గ్రామాలలో, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల గ్రామాల్లోనూ వాటి తొలగింపునకు అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, కటౌట్‌లు ఉన్నా వాటిని తొలగిస్తామని అధికారులు,సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల అధికారులు కూడ ఇక త్వరలోనే పర్యవేక్షణలు తనిఖీలు చేయనున్నారు. వీటి తొలగింపులో నిర్లక్ష్యం జరిగినా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే పై అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వాటిని తొలగించటం జరుగుతుందని మున్సిపల్, గ్రామపంచాయతీల అధికారులు,సిబ్బంది పేర్కొంటున్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం ఎబివిపి కృషి

**- ఎబివిపి గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రేటరి వంగా సంజీవ రెడ్డి**



విద్యార్థుల నుండి సభ్యత్వాలు తీసుకుంటున్న ఎబివిపి నాయకులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం ఎబివిపి నరంతరం పోరడుతుందని గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రేటరి వంగా సంజీవ రెడ్డి అన్నారు.మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని గాయత్రి,అశ్రిత డిగ్రీ కళాశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల సమస్యలపై పోరాడే ఏకైక సమస్థ ఎబివిపి అని అన్నారు. విద్యార్థుల సమస్యలపై పోరాడి ఎన్నో విజయాలు పొందిన ఘనత ఎబివిపికే ఉందన్నారు.ఉద్యమాలతో పాటు విద్యార్థులకు అవసరమైన అనేక క్యారమాలు నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకృష్ణ,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ జగదీష్,నాయకులు శివ,రాజేష్, నవీన్, రాఘవేందర్ తదితరులున్నారు.

## రాకంచెర్లలో ఘనంగా మండల స్థాయి భజన పోటీలు

**పూడూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
స్వర్గీయ జస్టిస్ కొండా మాధవరెడ్డి శతజయంతి సందర్భంగా మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి నిర్వహిస్తున్న పార్లమెంటరీ స్థాయి భజన పోటీల్లో భాగంగా మంగళవారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల శ్రీ లక్ష్మీకాంతరావుబాబా సేవాశ్రమంలో మండల స్థాయి భజన పోటీలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండలం పరిధిలోని కంకల్, సోమన్ గుర్తి, గొంగుపల్లి తదితర గ్రామాలకు చెందిన భజన బృందాలు పాల్గొని, శ్రీయోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.ఈ కార్యక్రమంలో పరిగి బిజేపీ నాయకులు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి,గొంగుపల్లి అంజిరెడ్డి, కొండా వీరారెడ్డి,ఏకనాథం పంతులు,దయాకర్‌రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు,తదితరులు పాల్గొనగా. ఆలయ పూజారులు తీర్థ ప్రసాధాలు అందజేశారు.



పూడూరు మండలం రాకంచెర్లలో భజనలు చేస్తున్న భక్తులు

## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



శోభయాత్రలో పాల్గొన్న గూడెం రమేష్, స్వామీజీలు

**షాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్క హిందువు ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని భజరంగ్ దళ్ విభాగ్ జిల్లా కోకన్వీనర్ గూడెం రమేష్ అన్నారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేకుడై 350సంవత్సరాలు అయిన సందర్భంగా మంగళవారం షాబాద్‌లో శోభయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రం శ్రీశైలం, అలంపూర్, జోగులాంబ అమ్మవారి సన్నిధి నుంచి సాగర యాత్ర చేపట్టామన్నారు. ఈయాత్రలో శివాజీ రథయాత్రలో నాటకాలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రారంభమై దేశ మంతట ఈ రథయాత్ర జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సురేష్, మాణెయ్య, రాఘవేందర్, స్వామీజీలు పాల్గొన్నారు

## నిరంతర ఉద్యమకారుడు నాగటి నారాయణ

**-యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథ్**



**యాచారం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**
యుటిఎఫ్ రాష్ట్ర పూర్వపు అధ్యక్షుడు నాగటి నారాయణ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించారు. టిఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జగనా న్ధ్ మాట్లాడుతూ నారాయణ క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల గల నాయకులు అని, ఉపాధ్యాయుల సమస్యల పట్ల వారు నిబద్ధతతో పనిచేశారన్నారు. వారు యుటిఎఫ్ ఉద్యమానికి చేసిన సేవలు అపూర్వమైనవని, వారి జీవితం భావితరాలకు ఆదర్శవంతమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ, ఆంజనేయులు, జిల్లా కన్వీనర్ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మోహన్, జంగయ్య, వెంకటచారి, మహేష్, జగదీష్, మదార్, భాస్కర్, కృష్ణవేణి, సరిత, స్వరూపా, ఉమేరా బేగం, ప్రధానోపాధ్యాయులు నరసింహ, రాజేందర్, జోసెఫ్, మహేష్, మాల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రఘునాధస్వామి



మేడ్చల్ జిల్లా నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రఘునాధస్వామిని ఆఫీస్ అధికారులు,సిబ్బంది సన్మానించి స్వాగతం పలికిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 10, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ రఘునాధస్వామి నియమితులై బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో ఆయన డిఎంఅండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు, ప్రోగ్రామ్ అధికారులు, మినిస్టీరియల్ సిబ్బంది, రిపోర్టింగ్ సూపర్‌వైజర్లు, ఎన్‌హెచ్ఎం,సబార్డినేట్ సిబ్బంది నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓను స్వాగతించి సన్మానించి అభినందనలు తెలియజేశారు. నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రఘునాధస్వామి మర్యాద పూర్వకంగ కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి సన్మానించారు. అయితే మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన డాక్టర్ పుట్ల శ్రీనివాస్ నగరంలోని ఖైరతాబాద్ జోన్ జిల్లా వైద్య అధికారిగ పదోన్నతి పొంది బదిలీ కావటం జరిగింది. ఇక కలెక్టరేట్‌లో నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓ (సివిల్‌సర్జన్) డాక్టర్ రఘునాధస్వామి బాధ్యతలు స్వీకరించటంతో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పధోన్నతి పొంది బదిలీపై వెళ్లారు.

## తిరుమల తిరుపతిని దర్శించుకున్న నాయకులు



తిరుమలలో స్వామిని దర్శించుకున్న నరేష్ నాయక్,లక్ష్మణ్ నాయక్‌లు

**నందిగామ అక్టోబర్10,ప్రభాతవార్త :**
ఆపద మొక్కలవాడ ఆనాథ రక్షకా గోవిందా గోవిందా అని కొలుస్తూ నందిగామ మండలం తాటిగడ్డ తండాకు చెందిన సర్పంచ్ సోదరుడు బీఆర్ఎస్ యువ నాయకులు జెట్టావత్ నరేష్ నాయక్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్‌లు మంగళవారం తిరుమల సందర్శించి ఎడుకొండల స్వామిని దర్శించుకున్నారు.సుమారు ఎడాది క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జెట్టావత్ నరేష్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు.త్వరగా కొలుకుంటే తిరుమల సందర్శించి తన తలనీలాలిచ్చి మొక్కలు తీర్చుకుంటానని మొక్కకున్నారు.ఈ నేథప్యంలో నరేష్ నాయక్,ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుండడంతో తిరుమల పయనమై తలానీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.నరేష్ నాయక్ వెంట చాకలిధనిగుట్ట తండా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జెట్టావత్ లక్ష్మణ్ నాయక్, ఉన్నారు.

## హెల్త్ కేర్ రంగంలో వస్తున్న వినూత్న మార్పులకు రిసెర్చ్ జరగాలి



అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ బాలాజీ ఉట్ల రిజిస్ట్రార్

**ఘట్‌కేసర్, అక్టోబరు10,ప్రభాతవార్త:**
హెల్త్ కేర్ రంగంలో వస్తున్న వినూత్న మార్పులకు అనుగుణంగా రిసెర్చ్ జరగాలని డాక్టర్ బాలాజీ ఉట్ల రిజిస్ట్రార్ అన్నారు.మంగళవారం అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసి ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ అప్రోచెస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై 4 రోజుల పాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మొదలయింది.ఈ సందర్భంగా కన్వీనర్ డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ వసుధ మాట్లాడుతూ డ్రగ్ డిస్కవరీ రంగంలో వస్తున్న వినూత్న మార్పులకు అనుగుణంగా కొత్త ఔషధాలను సృష్టించడంలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ సహకారంతో తక్కువ ధరకి మందులను అందించవచ్చాన్నారు.ఇండియన్ ఫార్మకాలజీ సొసైటీ ప్రధాన కార్యదర్శి కళాకుమార్ మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీని ఫార్మకాలజీకి అనుసంధానం చేయడం ద్వారా వినూత్న ఆవిష్కరణలకు తోడుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్‌లు క్రిష్ణ ప్రసాద్, సునంద్,ఫార్మకాలజీ విభాగం అధ్యాపకులు సయ్యద్,నవీన్,ఫరనా,మౌనిక, రాముడు,జబీన్ ఫాతిమా,విద్యార్థులు శ్రీజ,ధరణి,అఖిల పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

## మున్సిపల్ కమిషనర్‌గా సుభాష్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా దేశ్‌ముఖ్ సుభాష్‌రావు సోమవారం రాత్రికి కమీషనర్ జిల్ల మల్లారెడ్డి నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు సుభాష్‌రావు జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా 2 సంవత్సరాలు పాటు బాధ్యతలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. 10 మాసాల క్రితం కమీషనర్ సుభాస్‌రావు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి నుంచి 2 లక్షల రూపాయలను తన కాంటాక్ట్ సిబ్బంది నుంచి స్వీకరిస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకుని సుభాష్‌రావును అరెస్టు చేసిన విషయం సైతం పాఠకులకు విధితమే. సుభాష్‌రావును ప్రభుత్వం సస్పెండ్ చేయగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న జి మల్లారెడ్డికి జహీరాబాద్ మున్సిపల్ బాధ్యతలు అప్పగించారు. కమీషనర్ మల్లారెడ్డికి స్థానిక బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో పొసగకపోవడంతో మల్లారెడ్డిని బదిలీ చేయించి సెస్పెండ్‌కు గురైన సుభాష్‌రావును తిరిగి రప్పించుకోవాలన్న చేసిన ప్రయత్నాలు ఫలించాయి.

## కాంగ్రెస్ పార్టీ లక్ష్మాపూర్ గ్రామ కమిటీ ఎన్నిక



కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశం దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో స్థానిక ఎంపిటీసీ మల్లన్నగారి నాగులు పాల్గొని గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింత యాదగిరి, ఉపాధ్యక్షుడిగా సిరిగె సాయిప్రసాద్, అనుములు సాయిప్రకాష్, ఎండి మునీర్, సోషల్ మీడియా సభ్యులుగా రాగుల శ్రీనివాస్, దోమకొండ దిలీప్, ఎండి అశ్వంత్ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. సలహాదారులుగా కాసుల వెంకటేశం, మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ సర్పంచ్ మంగార్తి రాములును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 150 మంది పాల్గొని, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌ను మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో భారీమెజార్టీతో గెలిపించడానికి మేమందరం కృషి చేస్తామని తెలిపారు.

## కరస్‌గుత్తిలో రోడ్డు నిర్మాణానికి సర్వే



కరస్‌గుత్తిలో రోడ్డు నిర్మాణానికి సర్వే నిర్వహిస్తున్న ఆర్ఐ హన్మంత్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరస్‌గుత్తిలో రోడ్డు నిర్మాణానికి మంగళవారం రోడ్డు నిర్మాణానికి ఆర్ఐ హన్మంత్‌రెడ్డి సర్వే నిర్వహించారు. సర్పంచ్ సంజీవరెడ్డి రోడ్డుకు సంబంధించి నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ దృష్టికి తీసుకెళ్లగా సర్వేనిర్వహంచాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు అందడంతో ఆర్ఐ హన్మంత్‌రెడ్డి మంగళవారం గ్రామంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సర్వేయర్ గోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్‌సి సెల్ మండల ఉపాధ్యక్షుడిగా ప్రకాశ్



ప్రకాశ్‌కు నియామకపత్రం అందచేస్తున్న హన్మంత్‌రావు పాటిల్

**ఝరాసంగం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మండల ఉపాధ్యక్షుడిగా ప్రకాశ్‌ను నియమిస్తూ మంగళారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన ప్రకాశ్‌ను పార్టీ మండల అధ్యక్షులు హన్మంతరావుపాటిల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్‌శంకర్ పాటిల్‌లు నియామక పత్రాన్ని అందించి శాలవాతో సన్మానించి అభినందించారు. పార్టీ అభ్యున్నతికి కృషిచేయాలని నాయకులు ప్రకాశ్‌కు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటప్ప, నాయకులు రాజ్‌కుమార్, అశ్విన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మండలపరిధి కామారంకు చెందిన నర్సమ్మ, కొండాపూర్ గ్రామానికి చెందిన శంకర్, సూరారం గ్రామానికి చెందిన నర్సయ్యలు మంగళవారం మృతి చెందగా మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు రూ.10వేల సహయం పంపగా పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు గంగా నరేందర్‌లు బాధిత కుటుంబాలకు అందించారు. అలాగే నర్సయ్య కుటుంబానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రూ.10వేల సహయాన్ని పంపగా బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు వారికి అందించారు.

## వాహనాల తనిఖీ షురూ

**-రూ. 50 వేలకు మించి ఉంటే పత్రాలు ఉండాలి : ఎస్ఐ**

**ఝరాసంగం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో వాహనాల తనిఖీ జోరందుకుంది. మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ శివారులో ఝరాసంగం-జహీరాబాద్ రోడ్డుపై బసవలింగ మల్లయ్య గిరి కమాన్ వద్ద మంగళవారం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తనసిబ్బందితో కలిసి అటుగా వెళుతున్న వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు 50వేల రూపాయలకు మించి తమ వద్ద ఉంచుకుని ఇతర ప్రాంతాలకు పోవాలంటే అట్టి డబ్బుకు సంబంధించిన పత్రాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. డబ్బులకు సంబంధించి పత్రాలు అందుబాటులో లేకుంటే నగదును సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలకు సబంధించిన పత్రాలను అందుబాటులో పెట్టుకుని వాహనాలను తోలాలని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి ప్రజలకు సూచించారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ రాజేందర్‌రెడ్డి

# ప్రజల న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తా

**ఆమరణ నిరాహార దీక్షను విరమింపజేసిన అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్**

**అల్లాదుర్గం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** అల్లాదుర్గం ప్రాంత అభివృద్ధి కోసం 46 రోజులుగా దీక్షలు చేస్తున్న జేఏసీ న్యాయమైన డిమాండ్‌లు నెరవేరుస్తానని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ స్పష్టం చేశారు. 46 రోజులుగా దీక్షలు చేస్తున్న పాలకులు స్పందించకపోవడంతో జేఏసీనాయకులు కంచరి బ్రహ్మం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టడంతో దీనికి స్పందించిన ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మంగళవారం దీక్షశిబిరానికి తరలివచ్చి సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మొదలైన పరిపాలన సంస్కరణ, మళ్లీ సిఎం కేసీఆర్ పాలనలోనే పరిపాలన సంస్కరణ జరుగుతుందని ఇది ప్రజల అదృష్టం అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సిఎం కేసీఆర్ ప్రజలకు చేరువగా పరిపాలన జరగాలని ఉద్దేశంతో జిల్లాలు, మండలాలు, సబ్ డివిజన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు పరిపాలనపరంగా మెరుగైనపాలన అందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, దీంతో ప్రజలకు పరిపాలన సులభతరమైందని గుర్తుచేశారు. అల్లాదుర్గం అభివృద్ధికి జేఏసీ నాయకులు బ్రహ్మం, సభ్యులు చేస్తున్న న్యాయమైనవాటిని త్వరలో నెరవేరుస్తానని, సబ్‌డివిజన్‌కు మంజూరైన గురుకుల



ఆమరణ నిరాహార దీక్షలను విరమింప చేస్తున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

పాఠశాల, సబ్‌కోర్ట్ ఏర్పాటు చేస్తామని, ఎస్‌టిఓ మంజూరు చేయాలని మంత్రి హరీష్‌రావుకు విన్నవించామని, అలాగే రెవెన్యూ డివిజన్ చేయడానికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని, ప్రజా సమస్యలు నెరవేర్చడానికి ఎల్లప్పుడూ సిద్ధమేనని అల్లాదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రైల్వేబోర్డు సభ్యులు కాశీనాథ్, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెగడ్డ నరసింహులు, టెక్మాల్ అధ్యక్షులు వీరప్ప, జేఏసీసభ్యులు కాల రాములు, సంగయ్య, బద్రినాథ్, బేతయ్య, శ్రీనివాస్, రామచందర్, మూస కరిముల్లా, శంకరప్ప, గోపాల్, రియాజ్ ఉన్నారు.

# మీ బిడ్డనై వస్తున్నా..పోటీకి సిద్ధం : నీలం మధుముదిరాజ్



మాట్లాడుతున్న నీలం మధుముదిరాజ్

**పటాన్‌చెరు, అక్టోబర్ 10,ప్రభాతవార్త:** ఏ పార్టీ టికెట్ ఇస్తే ఆ కండువాతో ముదిరాజ్ సబ్బండ వర్గాలతో ఆత్మగౌరవంగా ముందుకు వెళ్తామని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ యువజన సభ్యులతో కలిసి నీలం మధుముదిరాజ్ విలేకరుల సమావేశం మట్లాడుతూ... ఇంత వరకు బీఆర్ఎస్ నుంచి సానుకూల నిర్ణయం రాలేదని, ఈ నెల 16వ తేదీ నుంచి గుమ్మడిదల కొత్తపల్లి గ్రామంలో పార్టీకి రాజీనామా చేసి పాదయాత్ర చేయబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, మా బిడ్డకి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వలేదని, రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ జాతికి అన్యాయం జరిగిందని, బీసీ సబ్బండ కులాలు నీలం మధుముధిరాజ్‌ను మేమే స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టుకొని గెలిపించుకుంటామని తెలిపారన్నారు. నీలం మధుముదిరాజ్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నుండి మా పార్టీలో చేరమని ఫోన్లు చేస్తున్నారని, ముదిరాజ్‌ల ఆత్మగౌరవం ముఖ్యమని టికెట్ ఖరారు చేసిన రోజు చేరుతానని చెప్పానన్నారు. నియోజకవర్గ ప్రజలు అండగా ఉన్నారని, స్వతంత్రంగా పోటీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ నెల 16వ తేది ఉదయం 10 గంటలకు ఒకటో పోలింగ్ బూత్ నుంచి ప్రజా సమస్యలు తీర్చడమే, ప్రజల కోరిక మేరకే మేనిఫెస్టోగా మీ కోడుకు-మీ ఇంటి గుమ్మంలో అనే నినాదంతో పాదయాత్ర చేయబోతున్నట్లు ఆయనతెలిపారు. గడపగడపకు సమస్య తెలుసకొని మీ బిడ్డలా గెలిచిన వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు. తెలంగాణలో 60లక్షలున్న ముదిరాజ్‌ల ఆత్మగౌరవం మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేస్తున్నానని తెలిపారు. 16 ఏళ్ల ఉన్నప్పుడే గులాబీ జెండాతో పార్టీని బలోపేతం చేసే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేశానన్నారు. సొంత పార్టీలో ఉండి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నన్ను ఎంతో ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూంలకు వస్తుంటే కట్టిన ఫ్లెక్సీలను కుమారుడితో వాటిని చింపించి వేశారన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ సమయంలో మూడుసార్లు వెళితే ఉన్నా లేరని చెప్పించారన్నారు. తప్పుడు కేసులు నమోదు చేయించారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలిచి టికెట్ ఇస్తుందని ఆశ ఉండేదని తెలిపారు. ముదిరాజ్, సబ్బండ వర్గాల గొంతుగా అసెంబ్లీలో మాట్లాడుకునేలా చేయాలని చెప్పామని ఇంత వరకూ వేచి చూసామని, పిలువకపోవడంతో ఇప్పుడు నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఏ పార్టీ అయినా టికెట్ ఇస్తానంటే ఆ ఖండువా కప్పుకొని పోటిచేస్తానని తెలిపారు. మీబిడ్డనై వస్తున్నా, ప్రజాభీప్రాయం మేరకు అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఇప్పటివరకూ పిలుపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను గుర్తించలేదన్నారు. అనంతరం నీలం మధు కార్యకర్తలతోకలిసి మీ కొడుకు... మీ ఇంటి గుమ్మంలో అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, మహేందర్‌రెడ్డి, సర్పంచులు ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో

**నర్సాపూర్, అక్టోబర్ 10.ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వాధికారులు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ సందర్భంగా వివిద ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నర్సాపూర్ పట్టణంలో వివిద రాజకీయ నాయకులకు సంబందించిన పోస్టర్లు, బోర్డింగ్‌లను వెంటనే తీసివేయించాలని మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్‌కు సూచించారు. ఓటరు లీస్ట్‌లను గ్రామాలోకి పంపించాలన్న తదితర విషయాలను అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వివిద ప్రభుత్వ శాఖల అధికారులు నిర్వర్తించవల్సిన విషయాలను బాధ్యతలను వారికి తెలియజేయడం జరిగింది. ఎన్నికల కోడ్ సమయంలో పట్టణాల్లోగాని గ్రామాల్లో గాని ప్రశాంత మైన వాతావరణంలో ప్రజలు ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ కమలాద్రి, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, ఆర్ఐ ఫైజల్, ఎంపిఓ వైద్యశ్రీనివాస్, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**అక్కన్నపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం కేశనాయక్‌తండా గ్రామ పంచాయతి పరిధిలోని చెరువుముందు తండాలో భూక్య సోని మంగళవారం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్ ద్వారా కుటుంబ సభ్యులకు అందించి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం మృతురాలి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు రవిందర్, ఎంపిటిసి పెసరు సాంబరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాంరెడ్డి, వార్డు సభ్యులు రాజు, కిషన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



చెరువులో చేపపిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపిపి లక్ష్మిభీలూనాయక్

## చేప పిల్లల పంపిణీ

**అక్కన్నపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని అక్కన్నపేట చెరువుతో పాటు మరో ఐదు గ్రామాల్లోని చెరువుల్లో చేపపిల్లల ఉత్పత్తికి గానూ మత్య్సకార సంఘం ఆధ్వర్యంలో మూడులక్షల ఎనభై అయిదు వేల ఐదు వందల చేపపిల్లలను ఎదిగేందుకు చెరువుల్లోకి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలోతు లక్ష్మి మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిచ్చి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించడం ఆహ్వానించతగ్గ పరిణామమన్నారు. అందకూ ఇచ్చిన చేయూతకు అనుగుణంగా ఎదుగుతూ చేపల అభివృద్ధికి దోహదం చేసేలా నడుచుకోవాలని అక్కన్నపేట ఎంపిటిసి పెసరు సాంబరాజు అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజనీ తిరుపతిరెడ్డి, సంఘ అధ్యక్షులు మిట్టపల్లి మొండయ్య, గొల్లకుంట సర్పంచ్ కాశబోయన యాదగిరి, గొల్లకుంట మాజీ ఉపసర్పంచ్ బాలరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ పెండ్యాల రాంచద్రారెడ్డి, గ్రామ అధ్యక్షులు కాశబోయిన వెంకటయ్య, జిల్లా మత్య్సకారసంఘం అధికారులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ త్వరగా చేపట్టండి

**-పశువైద్యాధికారికి గొల్ల కురుమల వినతి**

**హుస్నాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా రెండవ విడత గొర్ల పంపిణీ త్వరతగతిన పూర్తి చేయాలని మండల పశువైద్యాధికారి విజయ్‌భార్గవ్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో గొల్ల కురుమలం ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని, గొర్ల కోసం గత ఐదు నెలల క్రితమే అప్పులు చేసి డిడిలు కట్టి గొర్రెల కోసం ఎదురుచూస్తున్నామని, ఇప్పటి వరకు గొర్ల పంపిణీ చేయకపోవడంతో అప్పులకు మిత్తి పెరగడంతో పాటు అప్పులు ఇచ్చిన వారు కట్టమని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కావున తమకు వెంటనే గొర్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా గతంలో చనిపోయిన గొర్లకు సంబందించిన ఇన్సూరెన్స్‌ను సైతం ఇప్పించాలన్నారు.

# మేళ్ల చెరువును సంరక్షించాలి.. లేదంటే ఉద్యమిస్తాం

**కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**రామచంద్రాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** డ్రైనేజీ, మురుగునీరు మేళ్ల చెరువులోకి చేరకుండా సంరక్షించాలని, లేదంటే ఉద్యమించాల్సి వస్తుందని రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు మేళ్లచెరువును మంగళవారం పరిశీలించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు చెరువును కాపాడాలని అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రవీందర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా నాయకులు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఏలియన్స సంస్థ, నీవిబిల్డర్స్ వారు ఎస్టీపి ప్లాంటును ఏర్పాటు చేసుకోకుండా డ్రైనేజీ నీటిని మేళ్ల చెరువోలకి ఫైప్‌లైన్ ద్వార వదులుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజి నీటితో చెరువులోని నీరు కలుషితం అవుతోందని విచారం వ్యక్తం చేశారు. మేళ్ల చెరువునీరు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కలుషితమైన నీరును తాగిన పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. చెరువును కలుషితం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించాలని, లేకుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే నరసింహ, సుధాకర్‌రెడ్డి, నాయికోటి కృష్ణ, వాజిద్, కల్లూర్ శ్రీను, నవారి శ్రీనివాస్‌రెడ్డి, నవారి సాయినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న నరోత్తం

**న్యాల్‌కల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్ గిరీష్‌రావు నివాసంలో జరిగిన వినాయక పూజలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి జరిగిన పూజలో నాయకులు పాల్గొని తొలిపూజలు అందుకునే పార్వతీదేవి తనయుడు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఝరాసంగం శ్రీకేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ హన్మన్న పాటిల్, నాయకులు జి.నర్సింలు, మాణిక్‌ప్రభుగౌడ్, బొల్లి బసంతి పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళ వివాహానికి ఆర్థిక సహాయం

**సదాశివపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మైనార్టీ మహిళ వివాహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ పులిమామిడి రాజు మంగళవారం ఆర్థిక సహాయం అందచేశారు. సదాశివపేట పట్టణానికి చెందిన మైనార్టీ నిరుపేద మహిళ వివాహానికి సహకారం అందించాలని వార్డు మైనార్టీ మహిళలు రాజును ఆశ్రయించగా స్పందించిన రాజుతన వంతుగా ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు కాలనీ మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ వాసికి ఆర్థిక సహాయం

**సదాశివపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వై.మహేష్‌గౌడ్ హోటల్ నిర్వహణకు పిఎంఆర్ ఫౌండేషన్ మంగళవారం ఆర్థిక సహాయం అందచేసింది. గ్రామానికి చెందిన మహేష్‌గౌడ్ సహకారం అందించాలని పిఎంఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించగా స్పందించిన ఫౌండేషన్ బాధ్యులు హోటల్ నిర్వాహణకు ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో పిఎంఆర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్ కుమార్, రాగం అనిల్, సాయి, యాదన్న, హన్మంతు, రాజు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**పాపన్నపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండలపరిధిలోని మల్లంపేట, కందిపల్లి గ్రామాలకు చెందిన వ్యక్తులు ఇటీవల తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆయా కుటుంబాల సభ్యులను పరామర్శించారు. కందిపల్లి గ్రామానికి చెందిన శంకర్ పాము కాటుతో మృతి చెందగా, మల్లపేట నరగామానికి చెందిన చాకలి లింగయ్య, సైదులులు అనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోయారు. ఆయా గ్రామాల్లోని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, సర్పంచ్‌లు గురుమూర్తిగౌడ్, జగన్, ఏడుపాయల ఆలయ కమిటి మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, విఠల్, యాదయ్య, నాగభూషణం గౌడన తదితరులు ఉన్నారు.

## రాజును సన్మానించిన మొకిల గ్రామ యువకులు



పులిమామిడి రాజును సన్మానిస్తున్న మొకిల గ్రామ యువకులు

**సదాశివపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం మొకిల గ్రామానికి చెందిన యువకులు మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ రాష్ట్ర నేత పులిమామిడి రాజును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పులిమామిడి రాజు జిల్లా వ్యాప్తంగా సబ్బండ వర్గాలకు అందచేస్తున్న సహాయ సహకారాలను వారు కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపగారి రమేశ్‌గౌడ్**



మాట్లాడుతున్న పాపగారి రమేశ్‌గౌడ్

**నర్సాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** శక్తి కేంద్రాల ఇంచార్జులు బిజెపి బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల ఇంచార్జీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ప్రవాస్ యోజన సంస్థాగత విషయంలో భాగంగా నర్సాపూర్ మండలంలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో శక్తి కేంద్రంలో శక్తి కేంద్రం ఇంచార్జుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నర్సాపూర్ మండల ఇంచార్జీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో శక్తి కేంద్రం ఇంచార్జుల అధ్వర్యంలో బిజెపి పార్టీని భలోపేతం చేయాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినందున ప్రతిఒక్కశక్తి కేంద్రం ఇంచార్జులు బాధ్యతగా తీసుకొని బిజపి పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు. నర్సాపూర్‌లో బిజెపి జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోప్రదాన కార్యదర్శి నీలి నాగేశ్, బిజెవైఎం మండల అథధ్యక్షులు పోతురాజు అనిల్, ప్రధాన కార్యదర్శి గానుగ అనిల్, కార్యదర్శులు రాజెశ్, వేణుగౌడ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శులు నరెందర్, దాసు, భూత్ అధ్యక్షులు సాయినాథ్, నాయకులు మహేశ్‌గౌడ్, శివ, సాయి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకుంటున్న కాట శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న కాట శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, అక్టోబర్10 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మన్సిపాలిటీ పరిదిలోని కాలనీలలో తిరుగుతూ కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్. సాయికాలనీలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి భగవాన్ కాలనీ, సాయికృప కాలనీ, ఐటీడబ్ల్యూ సిగ్నోడ్ కాలనీలో తిరుగుతూ కాలనీ వాసులతో సమావేశమై వారి కాలనీ సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే కాలనీ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్స్ మున్నా, అనిరుద్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, ఎండీ. సలీం, నాయకులు రవీందర్, ప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మండలంలోని పలు బాధిత కుటంబాలను మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన మల్లాగౌడ్ అనారోగ్యానికి గురికాగా ఆయనను పరామర్శించారు. అలాగే గాలి రాములును పరామర్శించారు. అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కిషన్‌నాయక్ మృతి చెందగాకుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేగాక నర్సాపూర్‌లోని 6 వార్డులో అనారోగ్యానికి గురై బాధపడుతున్న మహ్మద్ హాజిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటంబాలను పరామర్శించి వారికి తమ వంతు సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. బాధిత కుటంబాలకు అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బాదిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. నర్సాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రజల బాగోగులను పర్యవేక్షించినట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.